పద్మారావుగౌడ్ గెలుపు ఖాయం

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 14 సీట్లు
- మాయమాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 29 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ స్థానం కైవసం చేసుకోవడంతోపాటు 14 సీట్లు సాధిస్తుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి పలు బస్తీలు, కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎన్నికల ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ యువజన విభాగంనాయకుడు ముఠా జయసింహ పార్టీ నాయకులు రామేశ్వర్ గౌడ్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆయన మండి పడ్డారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయినట్లు మూడు నెలల్లోనే తెలిసిందన్నారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బబ్లూ, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్, మోజస్, వివేక్, ఎంబీ జనార్దన్, రేశం మల్లేశ్, సిరిగిరి శ్యామ్, జైదేవ్, సిరిగిరి కిరణ్, కల్యాణ్ నాయక్, శివ కుమార్ యాదవ్, ముదిగొండ మురళి, శంకర్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, నితిన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ : కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌కు మద్దతుగా భోలక్‌పూర్ డివిజన్‌లోని శివాలయం వీధిలో డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ముఠా జయసింహ, రెబ్బ రామారావు, శంకర్‌గౌడ్, రహీం, ముచ్చకుర్తి ప్రభాకర్, నర్సింగరావు, కృష్ణ పాల్గొన్నారు.

లంబాడితండా బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎన్నికల ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


భోలక్‌పూర్‌లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

పద్మారావుగౌడ్‌ను గెలిపించాలి

మెహిదీపట్నం, ఏప్రిల్ 29 : రాష్ట్రంలో బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు కృషి చేయాలని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం సాయంత్రం మహమూద్ అలీ నాంపల్లి నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, నాయకులు బాసిత్ అలీ, సంజయ్, ప్రదీప్ కుమార్ అగర్వాల్, లక్ష్మీనారాయణ, తదితరులు మాజీ హోంమంత్రిని సన్మానించారు.

అంబర్‌పేట నుంచి పజ్జన్నకు అత్యధిక మెజార్టీ

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 29 : సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అంబర్‌పేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు అత్యధిక మెజార్జీ సాధించిపెడతామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి తగిన ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్జీని అధిగమించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నామని, ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తున్నదన్నారు. సికింద్రాబాద్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కలిసికట్టుగా పనిచేసి పద్మారావుగౌడ్‌ను గెలిపిద్దాం..

- ఎన్నికల ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్‌కుమార్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమావేశమైన దాసోజు శ్రావణ్‌కుమార్

అంబర్‌పేట, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని అంబర్‌పేట నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దాసోజుశ్రావణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు బి.వెంకటరెడ్డి, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ్ ముదిరాజ్, సీహెచ్ చంద్రమోహన్, మేడి ప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, భీష్మా, సీనియర్ నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, అనిల్‌కుమార్ తదితరులతో దాసోసు శ్రావణ్ లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏయే డివిజన్‌లో ఎలా ఓట్లు పోలయ్యాయి? ఏవిధంగా ప్రజల దగ్గరకు వెళ్లారు? అప్పటి ప్రణాళికలు ఏమిటి? ప్రస్తుతం ప్రజల్లోకి ఎలా వెళ్దామనే విషయాలను తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో పద్మారావుకు భారీ మెజార్జీని సాధించిపెట్టాలని పార్టీ నాయకులకు ఆయన సూచించారు.

హుమాయూన్‌నగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

హుమాయూన్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెహిదీపట్నం ఏప్రిల్ 29 : సికింద్రాబాద్ నియోజకవర్గంలో లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌దే గెలుపని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆనంద్‌కుమార్‌గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు సి.సంజయ్, ప్రదీప్‌కుమార్ అగర్వాల్, యూసుఫ్, సర్వర్, ఇక్బాల్ తదితరులు విజయ్‌నగర్ కాలనీ, రెడ్‌హిల్స్, మెహిదీపట్నం, అహ్మద్‌నగర్ డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ముషీరాబాద్, ఏప్రిల్ 29: కథక్ కళా క్షేత్రం ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో అంతర్జాతీయ నాట్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యోగిని శిష్య బృందం కథక్, శాస్మిత మిశ్రా ఒడిస్సీ, లక్ష్మీ ప్రసూన మోహినీ, లలిత వినోద్ భారతనాట్యం, మృణాళిని కూచిపూడి తదితర నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యకారిని డాక్టర్ పద్మజారెడ్డి పాల్గొని నృత్యకారులకు జ్ఞాపికలు అందచేసి సత్కరించారు. సాహితీవేత్త వోలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫీ, అంజిబాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే పద్మారావుగౌడ్‌ను గెలిపిస్తాయి

నాంపల్లి నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

అబిడ్స్, ఏప్రిల్ 29 : గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ పథకాలు సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ విజయానికి దోహదపడుతాయని ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్‌రావు, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో వారు పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీ సమావేశాలకు విచ్చేసి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

పుస్తకాలు ఆవిష్కరణ

రవీంద్రభారతి,ఏప్రిల్ 29 : ప్రముఖ కవి అత్తాన్ సుందర దేశికులు రచించిన సుందరరామం(పద్యగేయ కావ్యం), 'శ్రీకృష్ణ చరితామృతం-వరదానంద లహరి' పుస్తకాలను సోమవారం రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరి కృష్ణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చెన్నప్ప, తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తకాలను ఆవిష్కరించారు. సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మనోహరం.. గాయత్రి నర్తనం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 29 : ప్రముఖ నాట్య గురువు జ్యోతి శేఖర్ పర్యవేక్షణలో కూచిపూడి నృత్యంలో ఓనమాలు నేర్చుకున్న గాయత్రి తన తొలి ప్రదర్శనతోనే ఆహూతులను సమ్మోహనపరిచింది. భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో గాయత్రి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ నిర్వహణలో అష్టపది శీర్షికన గాయత్రి పలు అంశాలకు తనదైన శైలిలో సంగీతానికి అనుగుణంగా నర్తించి ప్రశంసలు అందుకుంది. భామాకలాపంలోని లేఖ అంశం కృష్ణునికి సత్యభామ లేఖ ద్వారా తన ప్రేమను తెలిపే దృశ్యాన్ని, అమ్మా ఆనందమయి వర్ణం అహల్య శాప విమోచనం అంశంతో పాటు క్షేత్రయ్య రచించిన ఎంత చక్కని వాడే జావళి నీ చూడ చక్కగా నర్తించి ప్రేక్షకుల అభినందనలు అందుకుంది. గురువు జ్యోతి శేఖర్ నట్టువాంగం చేయగా శ్రీవల్లిశర్మ గానంతో నాట్యాన్ని రక్తి కట్టించారు. శ్రీధరాచార్య మృదంగంపై, సీ. ఉమా వెంకటేశ్వర్లు వేణువుపై సాయి కుమార్ వయోలిన్‌పై సహకరించారు. నాట్య గురువులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ రత్నశ్రీ, సాహితీవేత్త శ్రీనివాసరావు పాల్గొని గాయత్రిని అభినందించారు.

భోజగుట్ట వాసుల సమస్యలు పరిష్కరించండి

మెహిదీపట్నం, ఏప్రిల్ 29 : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం గుడిమల్కాపూర్ భోజగుట్ట వాసుల, మల్లేపల్లి డివిజన్ సీతారాంబాగ్‌లో ధోబీఘాట్ స్థలం క్రమబద్ధీకరణకు సత్వరం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్లను ఆదేశించారు. భోజగుట్టవాసులు, సీతారాంబాగ్ ధోబీ ఘాట్ వాసులు సీఎంను కలిసి తమ సమస్యలను తెలిపారు. తమకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించిన సీఎం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

సికింద్రాబాద్ అభివృద్ధిని బీజేపీ విస్మరించింది..

మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న దానం నాగేందర్, మెట్టు సాయికుమార్

అబిడ్స్, ఏప్రిల్ 29 : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించి ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టలేదని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దానంనాగేందర్ ప్రసంగిస్తూ ఇక్కడి నుంచి విజయం సాధించి కేంద్ర మంత్రిగా కొనసాగుతూ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. సికింద్రాబాద్ నుంచి తనను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు వాడవాడలా అభివృద్ధి పనులు చేపడ్తానని హామీ ఇచ్చారు.

విద్యతోనే దేశాభివృద్ధి..

చిక్కడపల్లి, ఏప్రిల్ 29 : విద్యార్థులు చదువులో రాణిస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కాకా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇన్‌స్టిట్యూషన్స్ కరస్పాడెంట్ జి. సరోజ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలలో ఎంబీఏ స్టూడెంట్స్ ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సరోజ మాట్లాడుతూ.. విద్యతోనే కుటుంబం, రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పీవీ రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా మోదీ ప్రభుత్వం

దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

కాచిగూడ, ఏప్రిల్ 29: దివ్యాంగులకు మోదీ ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం బర్కత్‌పుర నగర కార్యాలయంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, మహంకాళి రవీందర్, పులిపాటి శ్రీనివాస్, దయామని, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం

కాచిగూడ,ఏప్రిల్ 29: మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్‌లోని బర్కత్‌పుర, చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో బీజేపీ పార్లమెంటరీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎక్కాల కన్నా కార్యకర్తలతో కలిసి సోమవారం ఇంటింటికీ బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, ప్రకాశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎంఐఎం ప్రచారం

మెహిదీపట్నం, కార్వాన్, ఏప్రిల్ 29: సోమవారం కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ డివిజన్‌లోని పలు బస్తీల్లో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్వాన్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌తో పాటు కార్వాన్ కార్పొరేటర్ ఎం. స్వామియాదవ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం

- బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్ నియోజకవర్గంలో ఓటు అభ్యర్థిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 29 : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఇంటింటికీ తిరిగి ఆయన ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజల మద్దతు పొందుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో తాను చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సీఎంగా కేసీఆర్ నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని దీంతో నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దోమలగూడ, అశోక్‌నగర్ లింక్‌బ్రిడ్జి పనుల అడ్డగింత

బ్రిడ్జి పనులను అడ్డుకున్న సూరజ్‌నగర్ బస్తీ వాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

కవాడిగూడ, ఏప్రిల్ 29: దోమలగూడ నుంచి అశోక్‌నగర్‌ను కలిపేందుకు నూతనంగా నిర్మించే లింక్ బ్రిడ్జి నిర్మాణం వల్ల తమ బస్తీకి దారిలేకుండా పోతుందని, ముందుగా అధికారులు తమ బస్తీకి దారిచూపించిన తరువాతనే లింక్‌బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కవాడిగూడలోని సూరజ్ నగర్ బస్తీ వాసులు సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. వారం రోజులుగా అధికారులు, కాంట్రాక్టర్లు ఎలాంటి పత్రాలు చూపకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని సూరజ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు ఆందోళన చేపట్టారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బ్రిడ్జి నిర్మించడానికి తాము వ్యతిరేకం కాదని, 60 ఏండ్లుగా బస్తీలో నివాసముంటున్న తమకు దారి చూపిన తరువాతనే పనులు చేపట్టాలని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల అంజయ, నాగేశ్, ఉపాధ్యక్షుడు నర్సింహ డిమాండ్ చేశారు.

హజ్ యాత్రికులకు.. వ్యాక్సినేషన్

సుల్తాన్‌బజార్, మెహిదీపట్నం ఏప్రిల్ 29: కింగ్‌కోఠి హాస్పటల్‌లో హజ్ యాత్రికులకు స్క్రీనింగ్ టెస్ట్, వ్యాక్సినేషన్ క్యాంపును సోమవారం హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా, ఓపీవీ వ్యాక్సిన్‌లను వేసినట్లు ఆయన తెలిపారు. ఆర్ఎంఓ డాక్టర్ జి.సాధన, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, డాక్టర్ సొహైబ్ పాల్గొన్నారు.

- గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో హజ్ యాత్రికులకు ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ క్యాంపును సోమవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లియాఖత్ హుస్సేన్ ప్రారంభించారు.

ఘనంగా నండూరి రామకృష్ణమాచార్య 104వ జయంతి

రామకృష్ణమాచార్య స్మారక పురస్కారాన్ని ఆధ్యాత్మిక ప్రవచన కర్త వీఎస్ఆర్ మూర్తికి అందజేసి సత్కరిస్తున్న సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 29 : సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణ దేవరాయ తెలుగుభాషా నిలయం ఆడిటోరియంలో మహాకవి డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్య 104 జయంతి సభ సోమవారం జరిగింది . ఈ సందర్భంగా నండూరి స్మారక పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త వీఎస్ఆర్ మూర్తికి అందజేసి సత్కరించారు. సాహితీవేత్త ఆచార్య టి. గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకులు జి. వసుంధర, సాహితీవేత్తలు మాడభూషి శ్రీధర్, కె. సాగరరావు పాల్గొని రామకృష్ణమాచార్య సాహిత్య కృషిని కొనియాడారు.

అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కాచిగూడ, ఏప్రిల్ 29: అర్హులంతా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కాచిగూడ ఏసీపీ వి.రఘు విజ్ఞప్తి చేశారు. సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఏసీపీ మాట్లాడుతూ.. 13న పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో 42 వేల మంది ఓటర్లు ఉండగా62 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ పేర్కొన్నారు. సమస్యలుంటే 8712660506 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

బాధితులకు ఫోన్లు అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌చారి, సిబ్బంది

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 29 : చోరీ అయిన ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు సుల్తాన్‌బజార్ పోలీసులు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ చారి తెలిపిన వివరాల ప్రకారం.. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ స్టాఫ్ ట్రేస్ చేసి ఆయా ఫోన్లు పట్టుకుని సోమవారం బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఫోన్లను పట్టుకున్న క్రైమ్ స్టాఫ్ డీఎస్ఐ ఎ.నరేశ్, హెడ్ కానిస్టేబుల్ తుల్జారామ్, పీసీ సందీప్‌లను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

రేపటి నుంచి బాలనందంలో వేసవి శిక్షణ శిబిరం

కాచిగూడ,ఏప్రిల్ 29: నగరంలోని చిన్నారుల కోసం నృత్యం, లలిత సంగీతం, చిత్రలేఖనం తదితర అంశాలలో నారాయణగూడలోని బాలనంద భవన్‌లో మే 1 నుంచి 31 వరకు ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బాలనంద సంఘం అధ్యక్షురాలు జేవీ కామేశ్వరి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. చిన్నారులు సంస్కృతిక రంగాలలో రాణించడానికి కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వివరాలకు కార్యాలయంలో 040-27561443, లేదా www.balan andam.co.in అనే వెబ్‌సైట్‌లో వివరాలను పొందుపరచవచ్చని సూచించారు.

రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్ర

కవాడిగూడ, ఏప్రిల్ 29: భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నదని తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. బీజేపీ వైఖరిని నిరసిస్తూ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.